www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 07 | అక్టోబర్ | 2026 పేజీలు : 8

### కొడుకులు వంచించారు..

# మీరైనా న్యాయం చేయండి

## -అధికారులకు 90 ఏళ్ల వృద్ధురాలు వినతి



కాయ కష్టం చేసి పిల్లలను పెంచి పెద్ద చేసింది. వారు స్వయం పోషకులుగా ఎదిగేందుకు తన వంతు కృషి చేసింది. చివరకు ఉన్న నాలుగు కుంటల భూమి లాక్కుని కాదు పోమ్మని బయటకు నెట్టేశారు. తొమ్మిది పదులు దాటిన వయస్సులో నాకు న్యాయం చేయండి అంటూ అధికారులను ఆ వృద్ధురాలు వేడుకుంటుంది. వీల్‌చైర్‌లో కలెక్టరేట్‌కు చేరుకుని తమకు న్యాయం చేయండి అంటూ ప్రాథేయపడింది. వివరాల్లోకి వెళితే.... కోటపర్తి చుక్కమ్మ భర్త నాగయ్య ది ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామం. ఆమెకు ముగ్గురు కుమారులు. 90 ఏళ్లు దాటిన చుక్కమ్మకు ప్రస్తుతం చెవులు వినిపించడం లేదు, కండ్లు సరిగ్గా కనిపించడం లేదు. ఆ పేరుపై గ్రామంలో నాలుగున్నర కుంటల భూమి ఉంది. పెద్ద మరియు చిన్న కుమారుడు తహసీల్దార్ కార్యాలయంలో పింఛన్ కోసం దరఖాస్తు చేయిస్తున్నామని తీసుకెళ్లి ఉన్న నాలుగున్నర కుంటల భూమిని వారిపేర రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అధికారులు ఏది అడిగిన మా పిల్లల ఇష్టమని చెబితేనే పింఛన్ వస్తుందని చెప్పడంతో ఆమె ఆవిధంగానే చెప్పింది. దీనితో ఉన్న ఆ కొద్ది భూమి కొడుకుల పరమైంది. ఆ రోజు నుంచి తల్లిని పట్టించుకోవడం మానేశాడు. రెండు కుమారుని కుమార్తె అయినా చెర్రా రేవతి ఇంట్లో తలదాచుకుంటుంది చుక్కమ్మ. తనకు తెలియకుండా భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆమె అధికారులకు ఫిర్యాదు చేసింది. ఆర్డీవో కార్యాలయంలో విచారణ నిర్వహించి ఆమె భూమిని ఆమెకు అప్పగించడంతో పాటు ప్రతి నెల చెరొక రెండు వేలు ఆమె జీవనోపాధికి ఇవ్వాలని ఆర్డీవో చుక్కమ్మ కుమారులను ఆదేశించారు. అయినా ఇంత వరకు భూమి మారకపోగా కుమారులు జీవనోపాధి కోసం ఆర్థికంగాను సాయం అందించడం లేదు. తీవ్ర జాప్యం జరుగుతుండడంతో కొద్ది రోజుల క్రితం ఖమ్మం కలెక్టర్ దివాకర టిఎస్‌ను కలిసి తన గోడు వెళ్లబోసుకుంది. మనవరాలు రేవతి సాయంతో కలెక్టరేట్‌కు వచ్చిన వృద్ధురాలిని చూసి కలెక్టర్ స్పందించి ఆర్డీవోకు ఆ భూమి రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే కుమారులను పిలిచి కౌన్సిలింగ్ చేయాలని ఆదేశించారు.

**కలెక్టర్ ఆదేశాలు అమలు జరిగేనా...?**

గత కొంత కాలంగా తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరిగిన చుక్కమ్మ కలెక్టరేట్‌కు రావడంతో కలెక్టర్ దివాకర టిఎస్ వెంటనే స్పందించారు. చుక్కమ్మ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే ఆర్డీవోకు రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలతో చుక్కమ్మకు న్యాయం జరిగే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడంతో పాటు చుక్కమ్మ జీవనోపాధికి ఆర్థిక సాయం అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలతోనైనా తనకు న్యాయం జరుగుతుందన్న ఆశతో చుక్కమ్మ ఉంది.

-ప్రజాపక్షం/ఖమ్మం

### కొత్తగూడెం కార్పొరేషన్

# రూపురేఖలు మారుస్తా



**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**
**-సుజాతనగర్ కేంద్రంలో రూ.10 కోట్లతో కళాశాల, పబ్లిక్ స్కూల్**

**ప్రజాపక్షం/సుజాతనగర్:** సుజాతనగర్ కేంద్రంలో రూ.10 కోట్ల వ్యయంతో త్వరలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాల నిర్మాణాలు చేపట్టబోతున్నామని, ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చడాన్ని గర్వంగా భావిస్తున్నానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ పట్టణం కోమటిపల్లి, నిమ్మలగూడెం, నాయకులగూడెం, దేగలమడుగు, లెనిన్ నగర్, మిగతా 2లో..

# మద్దతు ధరలపై వివక్ష

**- ఖమ్మంను కరువు జిల్లాగా ప్రకటించాలి**
**-12న కలెక్టరేట్ వద్ద ధర్నా**
**-విద్యుత్ కోతలను నివారించాలి**
**-రైతు సంఘం సమావేశంలో బాగం హేమంతరావు**




ప్రజాపక్షం/ ఖమ్మం : కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరల ప్రకటన విషయంలో దక్షిణ భారతదేశం పట్ల తీవ్ర వివక్ష ప్రకటించిందని ఇక్కడ పండే ప్రధాన పంటలకు మిగతా 2లో..



# కొత్తగూడెం కార్పొరేషన్ రూపురేఖలు మారుస్తా



(మొదటిపేజీ తరువాయి)

లక్ష్మీదేవిపల్లి, మంగపేట, సుజాతనగర్, నర్సింహసాగర్ పరిధిలోని 20, 21, 23 డివిజన్లలో మొత్తం రూ.5.33 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్లు, పార్కులు, ఇతర 37 అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా 20వ డివిజన్‌లో రూ.1.99 కోట్లతో 16 పనులకు, 21వ డివిజన్‌లో రూ.1.43 కోట్లతో 9 పనులకు, 23వ డివిజన్‌లో రూ.1.91 కోట్లతో చేపట్టనున్న 12 అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ డివిజన్లలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి దశలవారీగా ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని, తద్వారా కొత్తగూడెం కార్పొరేషన్ రూపురేఖలు మారుస్తానని స్పష్టం చేశారు. పట్టణ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న రహదారులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కేటాయించిన ప్రజాధనం సద్వినియోగమయ్యేలా చూస్తూ, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నగర మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, మండే హనుమంతరావు, కమిషనర్ సుజాత, తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎస్ హెచ్ ఓ కళ్యాణి, కార్పొరేషన్ మేనేజర్ సత్యనారాయణ, డీఈ నరేష్, ఏఈ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ అర్పిత, విద్యుత్ ఏఈ కిషన్, వార్డు ఆఫీసర్లు రవికుమార్ విజయలక్ష్మి, మల్లిక, కృష్ణకుమారి, కార్పొరేటర్లు అనిత, శ్రావణి, స్థానిక నాయకులు భూక్య దస్రు, వాసిరెడ్డి మురళి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, ఈర్ల మల్లేష్, తాళ్లూరి పాపారావు, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, భాగం కృష్ణ, బానోత్ వెంకట్, మంగ్యా, చందర్, హత్తిరామ్, కున్సోత్ శంకర్, భీమా, గుగులోత్ రవి, బండి రమేష్, దండు సురేష్, గడ్డం రాజేందర్, లావుడియా గోపి తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల మండల కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలో రేషన్ డీలర్ల కార్యవర్గ సమావేశం నాయకోటి రాజు అధ్యక్షతన మంగళవారం జరిగింది. జిల్లా అధ్యక్షులు డి. దర్గయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా పత్తిపాటి ఏసోబు, అధ్యక్షులుగా తూము నర్సింహారావు, ఉపాధ్యక్షులుగా మేడేపల్లి వెంకటాచారి, కార్యదర్శిగా నల్లగట్ల కృష్ణ, కోశాధికారిగా బానోతు కృష్ణ, మహిళా ప్రతినిధిగా రాయల బిందు మాధవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# దేశం బాగుపడాలంటే అవినీతి పోవాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అవినీతిని పూర్తిగా నిర్మూలించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎస్సి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి తెలిపారు. మంగళవారం తల్లాడలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేవిధంగా జ్ఞానేష్ కుమార్ బిజెపితో కుమ్మకై సిఈసిని పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. తక్షణమే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉద్యమకారులకు 2.50 గజాల స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డిని పిడమర్తి రవి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్, అన్నారుగూడెం గ్రామ అధ్యక్షులు తుమ్మలపల్లి రమేష్, నాయకులు గోపి గౌడ్, శ్రీనివాసరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

# మద్దతు ధరలపై వివక్ష

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి ముఖ్యంగా వరి, పత్తి, మిర్చి పంటలకు మద్దతు ధరను ప్రకటించకపోవడం శోచనీయమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. ఎల్‌నినో వల్ల ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల నష్టాన్ని అంచనా వేసి కరువు జిల్లాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మంజిల్లా సమితి సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ విద్యుత్ కోతలను నివారించాలని, కరువు జిల్లాలుగా ప్రకటించాలని, పంటల బీమాను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి, పత్తి, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని వరికి ఎకరాకు రూ. 30వేలు, పత్తి, మిర్చికి రూ.50వేలు, ఇతర పంటలకు రూ. 20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన హేమంతరావు డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు దారుణంగా విధిస్తున్నారని ఒక పక్క సాగునీరు లేక పంటలు ఎండిపోతుంటే మరో పక్క భూగర్భ జలాలు ఉన్న విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని, నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటల పాటు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. దారుణమైన కోతల కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని హేమంతరావు తెలిపారు. రైతు బీమాను అమలు చేయడం లేదని రైతు బీమాను నిలిపివేసిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది రైతులు వివిధ కారణాలతో చనిపోయారని హేమంతరావు తెలిపారు. తక్షణం రైతు బీమా, పంటల బీమా పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. ఇప్పటికే పత్తి దిగుబడి ప్రారంభమైనందున సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటా రూ.10వేల చొప్పున పత్తిని కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎరువుల యాప్ రైతుల పాలిట శాపంగా మారిందని యాప్‌ను రద్దు చేసి స్వేచ్ఛగా మార్కెట్‌లో ఎరువులు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను సకాలంలో కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి ప్రభుత్వ తాత్సర్యం శాపంగా మారిందని సరైన సమయంలో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఈనాడు ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదని ఉమ్మడి జిల్లా ప్రజలకు గోదావరి జలాలతో కరువు ఉండేది కాదన్నారు. ఇప్పటికైనా సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రైతు సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# 22ఎ పేరుతో బ్లాక్ లిస్టులో పెట్టిన భూములను బహిర్గతం చేయాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** సెక్షన్ 22ఎ నిషేధిత భూములను బహిరంగంగా ప్రకటించాలని, రాష్ట్రంలో సమగ్ర సర్వే జరిపి మిగులు భూములను పేదలకు పంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ప్రసాద్, జిల్లా కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం వెంకటేశ్వరరావు లు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెక్షన్ 22ఎలో ఉన్న భూములను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తల్లాడలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే చేసి మిగులు భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం కేంద్రం, అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో రౌండ్ టేండ్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 10 నుంచి 25 వరకు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎంఆర్‌వో లకు వినతి పత్రాలు ఇవ్వాలన్నారు. ఈనెల 25 నుండి నవంబర్ 10 వకు జిల్లా మంత్రులు, ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలకు వినతి పత్రాలు ఇవ్వాలని సూచించారు. ధరణి, భూ భారతి వల్ల రికార్డులను డిజిటల్ చేయడం, రిజిస్ట్రేషన్‌లలో జరిగిన తప్పులను సరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు , రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ క్రీడా మైదానం, సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతం చేయాలి

## ప్రజా సమస్యలపై తక్షణ స్పందనకు అధికారులు ఎమ్మెల్యే జారె ఆదేశాలు



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అశ్వారావుపేటలోని మినీ క్రీడా మైదానం, సెంట్రల్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. క్రీడా మైదానంలో కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, మైదానం అందుబాటులోకి వచ్చిన తర్వాత స్థానిక యువత, విద్యార్థులు క్రీడల్లో మరింతగా రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కోలా లక్ష్మి నారాయణ, సేవాదళ్ మండల అధ్యక్షులు ఫజిల్ బక్షి, మండల యువ నాయకుడు జూపల్లి ప్రమోద్, వెలుపుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ల పరిశీలన



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని దరఖాస్తు చేసుకున్న చేయూత పింఛనుదారుల అర్హత కలిగిన వారి వివరాలు ఇంటింటికి వెళ్లి మంగళవారం పరిశీలించారు. మండలంలో నారాయణపురం, పేరువంచ, ముగ్గు వెంకటాపురం, బత్తులపల్లి తదితర గ్రామాలలో జిల్లా సహాయ కార్య నిర్వహణ అధికారి పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు, కార్యదర్శి ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా నిజమైన అర్హత కలిగిన చేయూత పింఛన్ దారులను ప్రభుత్వ ఆదేశాలు మేరకు పరిశీలన చేసినట్లు అధికారులు తెలిపారు. చివరిసారి పరిశీలనలో దరఖాస్తు చేసుకున్న వారి యొక్క వివరాలు పరిశీలనలు పూర్తి చేసినట్లు డిప్యూటీ సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

# డ్వాక్రా రుణంతో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో స్వయం సహాయక సంఘ గ్రూపుల ద్వారా రుణాలు మంజూరు తో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసినట్లు ఐకెపి ఏపిఎం అశోక రాణి తెలిపారు. మొదటి విడతగా మంజూరైన 3500 స్వయం సహాయక సంఘ సభ్యులకు 96 మందికి గాను స్వయం సహాయక సంఘ సభ్యులకు 96 మందికి రూ 103.90 కోట్లు మంజూరు చేసినట్లు దానిద్వారా చివరి బిల్లు మరియు లక్ష రూపాయలు డ్వాక్రా రుణం ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులకు గృహాలు పూర్తి చేసుకున్నట్లు స్వయం సహాయక సంఘ సభ్యులు తెలుపుతున్నారు. మండలంలో సంఘ సభ్యులు చిన్న సంఘాల వారు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పూర్తిస్థాయిలో గృహాలను పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకున్నట్లు ఏపీఎం తెలిపారు. కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి ,చెన్నూరు, లింగాల, బత్తులపల్లి, ముచ్చవరం, పేరువంచ తదితర గ్రామాలలో సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ ద్వారా రుణం పొంది ఆర్థిక చేయూత అందించినట్లు ఏపీఎం పేర్కొన్నారు. గ్రామాలలో గ్రామ సమాఖ్యలు ద్వారా చిన్న సంఘాల ద్వారా వివో ఏలు తీర్మానాలు చేసి వారికి సహకరించినట్లు పేర్కొన్నారు. కొంతమంది మహిళలకు బేస్మెంట్ బిల్లులు సమయంలో డ్వాక్రా రుణాలు సహకరించగా మరి కొంతమందికి చివరిలో స్లాబ్ దశలో డ్వాక్రా రుణం ఆసరాకు వచ్చింది. ఈ మొత్తం రుణాలు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు కలిసి వచ్చింది. ఈ రుణాలు అందించడంలో అందడంలో సెర్ప్ పరిధిలో ఉన్న ఐకెపిఎపిఎమ్ సిసి వివో ఏలు రుణాలు అందించడంలో విశేషమైన కృషి చేసిన వారికి ఇందిరమ్మ లబ్ధిదారులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. చివరి దశలో లబ్ధిదారులు కు ఎంతో అండగా ఉండి గృహ నిర్మాణాలు పూర్తి చేయడంలో రుణాలు ఆదుకున్నాయని వివరించారు.

# కోయ భాషను పరిరక్షించుకోవాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు కోయ మాతృభాషను పరి రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ పంచాయితీరాజ్ స్త్రీ, శిశు సంక్షేమశాఖ కమీషనర్ దివ్య దేవరాజన్ అన్నారు. స్థానిక గిరిజన భవన్‌లో నిర్వహించిన 12వ గోండి కోయ భాషా ప్రామాణిక వర్క్‌షాపులో ఆమె పాల్గొని మాట్లాడారు. వివిధ రాష్ట్రాల నుండొచ్చిన గిరిజన ప్రతినిధులు ఐదు రోజులపాటు సుదీర్ఘ జర్చలు జరిపి 15వేల భాషా ప్రామాణిక పదాలను సేకరించడం అభినందీయమన్నారు. ఐటిడిఏ పిఓ రాహుల్ మాట్లాడుతూ కోయభాషను భావితరాలకు అందించేందుకు పాఠశాలల్లో ఐటిడిఏ కార్యక్రమాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, మాజీ ఎంఎల్‌ఏ తాటి వెంకటేశ్వర్లు ఆదివాసీ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గానికి సంబంధించి ఓటరు జాబితాను కొత్తగా తయారు చేస్తున్నందున అర్హత కలిగిన పట్టభద్రులు తప్పనిసరిగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం తెలిపారు. 2023 అక్టోబర్ 31 నాటికి పట్టభద్రులైన వారు అర్హులుగా 2026 నవంబర్ 1ను అర్హత తేదీగా పరిగణిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను కొత్తగా తయారు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2027 మార్చిలో శాసన మండలిలో ఏర్పడనున్న ఖాళీల నేపథ్యంలో ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గంలో ఓటరుగా నమోదుకు అర్హత ఉన్న పట్టభద్రులు ఫారం 18లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌తో పాటు సంబంధిత ఏఈఆర్‌వో, అధికారికి ఫారం 18ను నేరుగా అందజేయవచ్చునని తెలిపారు. అవసరమైన ఆధార్ పత్రాలను దరఖాస్తుతో పాటు సమర్పించాలన్నారు. ఫారం 18 సమర్పించేందుకు నవంబర్ ఆరు చివరి తేదీ అని తెలిపారు. నవంబర్ 20న ముసాయిదా ఓటరు జాబితాను సిద్ధం చేసి నవంబర్ 25న ప్రచురిస్తామని, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలు, సవరణలకు దరఖాస్తులు స్వీకరిస్తారని తుది ఓటర్ల జాబితా డిసెంబర్ 30న ప్రచురించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులు, సర్వీస్ అసోసియేషన్లు, ఇతర సంస్థల అధికారులు తమ పరిధిలోని అర్హత కలిగిన పట్టభద్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. తహసీల్దార్లు, ఏఈఆర్‌వోలు తమ పరిధిలోని మండలాలు, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.

# ఆలయ శంకుస్థాపనలో సకల జనులు పాల్గొనాలి

**-ఈనెల 12న చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో భూమి పూజ**
**-ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి అధికారులు**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని కొత్తగూడెం అల్లిపురం రోడ్డులో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో సకల జనులు పాల్గొనాలని టిటిడి అధికారులు, స్థానిక నాయకులు కోరారు. మంగళవారం టిటిడి ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆలయ నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ ఏర్పాట్లను టిటిడి ఇంజనీరింగ్ శాఖ ఈఈ సురేందర్ నాథ్‌రెడ్డి, డిఈ నాగరాజు, ఏఈ జగన్‌మోహన్‌రావు, డిపిపి కో ఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి లతో పాటు స్థానిక నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిటిడి ఈ ఈ సురేందర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12న టిటిడికి కేటాయించిన 20 ఎకరాల స్థలంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుందన్నారు. సమాజంలో సనాతన ధర్మం, ఆధ్యాత్మిక భావనను బలోపేతం చేసే లక్ష్యంతో వివిధ రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో దివ్యక్షేత్రాల నిర్మాణం టిటిడి చేపట్టిందన్నారు. అందులో భాగంగా ఖమ్మంలో 20 ఎకరాల విస్తీర్ణంలో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఆలయ నిర్మాణం కోసం విశేషంగా కృషి చేశారన్నారు. స్థానిక రైతులను సమన్వయం చేసి 20 ఎకరాల భూమిని సేకరించి టిటిడి పేరిట రిజిస్ట్రేషన్ చేయించడంలో మంత్రి తుమ్మల కృషి అభినందనీయమన్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో రవిచంద్ర సహకారంతో ఆలయ నిర్మాణానికి సంబంధించిన అన్ని అనుమతులు పూర్తయ్యాయన్నారు. ఖమ్మంతో పాటు కరీంనగర్‌లో కూడా ఆలయ నిర్మాణానికి టిటిడి బోర్డు ఆమోదం తెలిపిందన్నారు. ఆలయాలు కేవలం శిలా నిర్మాణాలకే పరిమితం కాకుండా నిరంతర ఆరాధన, సమాజ భాగస్వామ్యంతో చైతన్యవంతమైన ఆధ్యాత్మిక కేంద్రాలుగా విరజిల్లుతాయన్నారు. మాజీ కార్పొరేటర్లు రావూరి కరుణ సైదబాబు, కమర్తపు మురళీ, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ఆలయ నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశేష కృషి చేశారని తెలిపారు. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరిన వెంటనే ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలయ నిర్మాణానికి సంబంధించి భూమి కేటాయింపుకు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 12న జరిగే ఆలయ భూమి పూజ కార్యక్రమంలో ఖమ్మం నగరంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు వేలాదిగా తరలి వచ్చి ఈ వేడుకలో భాగాస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ రావూరి సైదుబాబు, స్థానికులు పగడాల మల్లేష్, యర్రబోయిన గోవిందరావు, చేతుల నాగేశ్వరరావు, మొర్రిమేకల కోటయ్య, బొమ్మిశెట్టి సత్యనారాయణ, చంద్ర రాంబాబు, నల్లమల్ల ఆనంద్ పాల్గొన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



**ప్రజాపక్షం/పెనుబల్లిః** పెనుబల్లి మండల పరిధిలోని కోండ్రుపాడు, కారాయిగూడెం, తుమ్మలపల్లి, కుప్పెనకుంట్ల గ్రామాల్లో వరి పొలాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఏవిఎ స్ ప్రసాద రాజు పరిశీలించారు. ఆయా గ్రామాల్లో కొన్ని వరి పొలాల్లో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు లక్షణాలను గుర్తించి, రైతులకు నివారణ, యాజమాన్య పద్ధతులపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధిలో ఆకుల అంచుల నుంచి పసుపు రంగు మారుతూ పైన నుంచి కిందకి క్రమంగా ఆకులు ఎండిపోవడం, తీవ్రమైన పరిస్థితుల్లో మొక్కలు వాడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని పొలంలో అధికంగా నత్రజని ఎరువులు వేయకుండా, సమతుల్య ఎరువుల యాజమాన్యం పాటించాలని, అధిక తేమ, నీటి నిల్వ, గాలి వానల సమయంలో వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అదే విధంగా వ్యాధి సోకిన పొలం నుంచి మరొక పొలం కి నీటి పారుదల తో కూడా వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నియంత్రణకు వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన కాపర్ ఆక్సీ క్లోరైడ్ 500 గ్రాములు/ఎకరానికి తో పాటు ప్లాంటోమైసిన్ 40 గ్రాములు లేదా అగ్రిమైసిన్ 80 గ్రాములు/ ఎకరానికి లేదా పోషామైసిన్ 40 గ్రాములు/ ఎకరానికి కలిపి పిచికారీ చేయాలని లేదా బాసిల్లస్ సెప్టిలిస్ 400 మి . లీ/ ఎకరానికి లేదా కాసుగమైసిన్ 400 600 మి.లీ ఎకరానికి పిచికారి చేయాలని, ఒకే మందును పదే పదే ఉపయోగించకుండా మార్చి మార్చి వారం రోజుల వ్యవధి తో రెండు సార్లు పిచికారీ చేస్తూ వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సభకు సత్తుపల్లి విద్యార్థులు



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ప్రతినిధుల సభకు సత్తుపల్లి మండలం నుంచి ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ విద్యార్థులు మంగళవారం తెల్లవారుజామున తరలివెళ్లారు. సీనియర్ నాయకులు గోళ్లమూడి శ్రీనివాసరావు మాదిగ ఆధ్వర్యంలో బయలుదేరిన బృందంలో మండల ప్రధాన కార్యదర్శి పరిగడుపు లక్ష్మ ణ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల దేవయ్య మాదిగ, విద్యార్థులు గంధం రామకృష్ణ మాదిగ, గద్దల చాణక్యకుమార్ మాదిగ, సింగిచాల రాము మాదిగ తదితరులు ఉన్నారు. సభకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరయ్యారు.

# విద్యార్థుల అభ్యాసన స్థాయిని బట్టి బోధించాలి

**డిఈఓ డి వాసంతి**



**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యాసన స్థాయిని గుర్తించి అవసరమైన బోధనా పద్ధతులు అనుసరించి బోధించాలని ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి డి వాసంతి అన్నారు. కొణిజర్లలో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేయడంపై మంగళవారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశానికి డిఈఓ హాజరయ్యారు. పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలు సమస్యలు తదితర అంశాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రాథ మికంగా చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంఈఓ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అబ్రహాం, శాంతకుమారి, సుజాత, ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# గుబ్బగుర్తి పాఠశాలలో వన్యప్రాణుల వారోత్సవాలు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 72వ వన్యప్రాణుల వారోత్సవాలల్లో భాగంగా మంగళవారం మండల పరిదిలోని గుబ్బగుర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో వన్యప్రాణుల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈసందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి ఉపేంద్రయ్య మాట్లాడుతు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, అడవుల ప్రాధాన్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అడవులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంతాల ప్రశాంతినరసింహారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివన్నారాయణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌లు బి సైదా, అయోధ్యమ్మ, జ్యోతి, ఏఏపీసీ చైర్‌పర్సన్ నాగమణి, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, లలిత, భారతి, వెంకటేశ్వర్లు, చారి, సుజాత, భాస్కర్ పాల్గొన్నారు.

# 8న ఖమ్మంలో ఇండియా కూటమి భారీ ర్యాలీ

**ప్రజాపక్షం/ముదిగొండ:** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ, ఓటు చోరీకి వ్యతిరేకంగా ఈనెల8వ తేదీన ఖమ్మంలో నిర్వహించనున్న భారీ నిరసన ర్యాలీకి ముదిగొండ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, మండల అధ్యక్షుడు బుచ్చిరామయ్య పిలుపునిచ్చారు. మండలంలోని వెంకటాపురంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని ఆరోపించారు. ఈ మేరకు వారి విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల8వ తేదీన ఇండియా కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి నూతన కలక్టరేట్ వరకు జరిగే నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ మధిర నియోజకవర్గ ఇంఛార్జి మల్లెల అజయ్, సువర్ణాపురం సర్పంచి పసుపులేటి నాసరయ్య, మాట్కేపల్లి మార్కెట్ కమిటీ సభ్యుడు గుణగంటి సత్యం, ఉప సర్పంచి జెట్టి అశోక్, కొట్టె ఉపేందర్, కొత్తపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రారంభం

# 21 గ్రామపంచాయతీల్లో 18వ విడత సోషల్ ఆడిట్

**ప్రజాపక్షం/సత్తుపల్లిః** మండలంలోని 21 గ్రామపంచాయతీల పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్) 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 18వ విడత సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. సోషల్ ఆడిట్ బృందాలు గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు, ఖర్చులు, కూలీలకు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించనున్నాయి. తొలి విడతగా రేగళ్లపాడు, రామగోవిందాపురం, యాతాలకుంట, నారాయణపురం, సదాశివుని పాలెం, బుగ్గపాడు, రామానగరం, రేజర్ల, రుద్రాక్షపల్లి, సిద్ధారం, కిష్టాపురం, గంగారం గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ ప్రక్రియ ప్రారంభించనుంది.ఈ ప్రక్రియలో భాగంగా గ్రామాల్లో రికార్డులను పరిశీలించడంతో పాటు, పథకం ద్వారా లబ్ధి పొందిన కూలీలు, గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించనున్నారు. అక్టోబర్ 14వ తేదీ వరకు అన్ని గ్రామపంచాయతీల్లో సామాజిక తనిఖీ, గ్రామసభలను పూర్తి చేయనున్నారు.అనంతరం అక్టోబర్ 15న సత్తుపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఓపెన్ ఫోరం నిర్వహించి సామాజిక తనిఖీలో వెల్లడైన అంశాలను ప్రజల సమక్షంలో చర్చించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/వైరాః** వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు బివోకి చెందిన వడ్లమూడి గోపాలకృష్ణకి ఐపిపిబి జిఏజి ఇన్సూరెన్స్ తాలుకా రూ.35వేలు చెక్కుని ఐపివో చేతుల మీదుగా కస్టమర్‌కి అందజేశారు. గతంలో తన చేతికి గాయమై వేలు పోగొట్టుకోవడం వలన తను ఐపిపిబి జిఏజి ఇన్సూరెన్స్ కట్టడం వలన మొదటిసారి రూ.70వేలు ఇన్సూరెన్స్, రెండోసారి స్థంభం మీద నుంచి క్రిందపడి గాయమవడం వలన రూ.35వేలు చెక్కు వచ్చిందని, ఈ సందర్భంగా వడ్లమూడి గోపాలకృష్ణ కుటుంబ సభ్యులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. అందరూ కూడా పోస్టాఫీస్‌లో ఐపిపిబి జిఏజి ఇన్సూరెన్స్ కడితే అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఇలా పోస్టాఫీస్ ద్వారా ఇన్సూరెన్స్ క్లెయిమ్ అవుతుందని ఐపివో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర ఐపివో కొటేష్, పల్లిపాడు బిపిఎం షేక్ ముజినుద్దీన్, లాలాపురం బిపిఎం బిబి, సింగరాయపాలెం ఏబిపిఎం కావూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు బస్సు సౌకర్యం

**- ఆర్‌టిసిని ఆదరించాలి**
**- గ్రామాల రహదారుల సమస్యలు పరిష్కరిస్తాం**
**- ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు**




ప్రజాపక్షం/పాల్వంచ : ప్రతీ పల్లెకు ఆర్‌టిసి బస్సు ప్రయాణ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు.మండల పరిధి నారాయణరావుపేట గ్రామంలో మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన పాల్వంచ టు దంతెలబోర ఆర్‌టిసి బస్ సర్వీసును లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా జెండా ఊపి బస్ సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ మారుమూలల గ్రామాల ప్రధానరోడ్ల సమస్యలను పరిష్కరించామని అతి త్వరలో అంతర్గత రహదారుల పనులుకూడా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజా రవాణా ఆర్‌టిసి బస్సులను ప్రజలు ఆదరించాలని



చెప్పారు. ఆర్‌టిసి బస్సుల్లో తక్కువ ఖర్చుతో సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్‌పాషా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగసీతారాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, సంగం, నారాయణరావుపేట,దంతెలబోర సర్పంచులు బానోత్ రవి, బండి సరస్వతి, నాయకులు బానోత్ రంజిత్, ప్రేమ్‌చంద్, ప్రశాంత్, సాయిలి శ్రీను, సిహెచ్ శ్రీను, సాయిలి వెంకన్న, వెల్లంకి శివరావు, సత్యనారాయణ రాజు, మేకా రాంబాబు, గ్రామ పెద్దలు, ఆర్‌టిసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించాలి

**- కలెక్టర్ అంకిత్**

ప్రజాపక్షం/పాల్వంచ : విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా మెరుగైన వసతులు, మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందజేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. పాల్వంచ పట్టణం ఇందిరాకాలనీలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరు నమోదును, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అందిస్తున్న విద్యాబోధన, నీట్ కోచింగ్, విద్యార్థుల హాజరు, పరీక్షల నిర్వాహణ, మౌళిక వసతులు, భోజన సదుపాయాలను, ఇంటర్ మీడియెట్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షలను, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను, నాణ్యత పరిమాణం, పరిశుభ్రతను పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ చేసిన సరుకులు, కూరగాయలను, వంటగది తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని తెలుసుకొన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, గైర్హాజరు అవుతున్న విద్యార్థుల వివరాలను వారి తల్లి దండ్రులకు సమాచారం అందజేయాలన్నారు. 7, 8, 9, 10 వ, తరగతుల విద్యార్థులతో మాట్లాడారు. సామాజిక, గణితం తదితర సబ్జెక్టుల పరీక్షలకు సంభందించిన వివరాలను కలెక్టర్‌కు తెలిపారు. ఎస్ ఏ 1,



పరీక్షల్లో 80 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు వివరించారు. ప్రతీ రోజు క్రమం తప్పకుండా చదువుకోవటంతో పాటుగా పరీక్షలకు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని చెప్పారు. ప్రతీ విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి సందేహలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే పరిహారం వ్యవహారంపై విచారణకు కలెక్టర్ ఆదేశం

ప్రజాపక్షం/కారేపల్లి: రైల్వే డబుల్ లైన్ విస్తరణలో భూములు కోల్పోయిన వారికి అందించిన పరిహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ చేపట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ టివిస్ దివాకర స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరిని ఆదేశించారు. మంగళవారం సింగరేణి మండలంలో పర్యటించిన కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియలో జాప్యంపై ఆరా తీసిన కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు వెబ్‌సైట్ లాగిన్‌లో తొలగిపోయిన లబ్దిదారుల వివరాలను తిరిగి నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు సూచించారు. అనంతరం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి, గుట్టకింద గుంపు గ్రామంలోని గంగదేవిగుట్టను సందర్శించారు. కారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ కొత్త భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి చదువు, వసతి, భోజనం, సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాల ప్రత్యేక అధికారి జి ఝాన్సీ సౌజన్య సమస్యలను వివరించగా, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**ఎన్నికల హామీ మేరకు రూ.6 వేల ఆర్థిక సాయం అందించాలి: కొండపల్లి శ్రీధర్‌రెడ్డి**

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దివ్యాంగుల సంక్షేమం, ఆత్మగౌరవం, స్వావలంబన కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో దివ్యాంగులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో ఎవరికీ తీసిపోరని అన్నారు. సరైన అవకాశాలు కల్పిస్తే విద్య, ఉద్యోగం, క్రీడలు, ఇతర రంగాల్లో తమ ప్రతిభను చాటుకునే సామర్థ్యం వారిలో ఉందన్నారు. దివ్యాంగుల ఆత్మగౌరవం, స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో దివ్యాంగులకు నెలకు రూ.6 వేల ఆర్థిక సాయం అందిస్తా



మని హామీ ఇచ్చిందని, ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో దివ్యాంగులు చేపట్టే ఆందోళనలకు బీజేపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. అనంతరం దివ్యాంగులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీజేపీ చైర్మన్ పీవీ చలమయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, అనంతు ఉపేందర్ గౌడ్, రవికుమార్, కోటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి నైపుణ్య శిక్షణ దోహదం

**-ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ**



ప్రజాపక్షం/చంద్రుగొండ: బెండాలపాడు గ్రామానికి చెందిన మహిళలు ది మదర్ ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణను పూర్తి చేశారు. శిక్షణ పూర్తిచేసిన మహిళలకు అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ మంగళవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఎంఎల్‌ఏ మాట్లాడుతూ వృత్తి నైపుణ్య శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. శిక్షణలో పొందిన నైపుణ్యంతో ఇంటి వద్దే టైలరింగ్ పనులు చేపట్టి ఆదాయం పొందాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఉపయోగకరమన్నారు. సర్టిఫికెట్లు అందుకున్న మహిళలు ఎంఎల్‌ఏకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫజిల్ బక్షి, జూపల్లి ప్రమోద్, వెలుపుల సత్యనారాయణ, కారం శ్రీను, సందీప్, కుంజ గోపాల్, ఎస్‌కె నాసిర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/కామేపల్లి: పశువుల ఆరోగ్య పరిరక్షణ, పోషణపై రైతులు శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పురేందర్ సూచించారు. వ్యాధుల లక్షణాలను గుర్తించి సకాలంలో వైద్యసాయం పొందాలని కోరారు. పొన్నెకల్ గ్రామంలో మంగళవారం ఐసీఏఆర్, ఎన్ఎంఆర్‌ఐ సంయుక్త ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు.



మండల పశువైద్యాధికారి డాక్టర్ జి నాగులు పర్యవేక్షణలో ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలకు వైద్య పరీక్షలు, చికిత్సలు అందించారు. సంతానోత్పత్తి సమస్యలకు చికిత్సతో పాటు నట్టల నివారణ మందులు, అవసరమైన టీకాలు, మందులు, పోషక సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఐసీఏఆర్, ఎన్ఎంఆర్‌ఐ శాస్త్రవేత్తలు పాడి పశువులు, మేకలు, గొర్రెల పెంపకం, పోషణ, సంతానోత్పత్తి, వ్యాధుల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వైరా ఈడీడీ ఎల్‌డీఏ డాక్టర్ కిషోర్, తెలంగాణ వెటర్నరీ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌బాబు, ఏడీ డాక్టర్ పండారి బాబు, డాక్టర్ రూఫ్ కుమార్, డాక్టర్ గంగాధర్, ఐసీఏఆర్, ఎన్ఎంఆర్‌ఐ శాస్త్రవేత్తలు, పారా సిబ్బంది, గోపాలమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం

**ప్రజా నాయకుడు ఎమ్మెల్యే పాయంకు ధన్యవాదాలు**

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 25 లక్షల రూపాయలతో టిడిపి సెంటర్ నుండి బి.నారాయణ ఇంటి వరకు ఇరువైపుల సైడ్ డ్రైనేజీలు నిర్మాణ పనులను సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్



గాండ్ల సురేష్, వార్డు సభ్యులు ఎదెలపల్లి శారద లు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగంగా గ్రామాల్లో రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణాలకి లక్షల రూపాయల నిధులను గ్రామాల అభివృద్ధికి ప్రగతి బాటలు వేస్తున్న ప్రజానాయకుడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీల అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి ధన్యవాదాలు తెలిపారు. అలాగే పనులను నాణ్యత ప్రమాణాలతో చేయాలని కాంట్రాక్టర్ కు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈయు, ఎస్‌ఎంయు, ఎన్‌ఎంయు(టి), జేఏసి కూటమి మేనిఫెస్టో విడుదల

ప్రజాపక్షం/మధిర: అక్టోబర్9న జరగనున్న టిఎస్‌ఆర్‌టిసి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర డిపో వద్ద ఈయు, ఎస్ఎంయు, ఎన్ఎంయు(టి), జేఏసి కూటమి ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాన్ని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి



కామ్రేడ్ తిమ్మినేని రామారావు విడుదల చేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ తిమ్మినేని రామారావు మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, కార్మికుల సంక్షేమం, పెండింగ్ సమస్యల పరిష్కారం, ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడం, మాస్టర్ పే స్కేల్ అమలు, పదవీవిరమణ చేసిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితర కీలక అంశాలను మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను కేవలం ఎన్నికల సమయంలో ప్రస్తావించడం కాకుండా, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించడం, కార్మికుల హక్కుల పరిరక్షణకు సంఘటితంగా ముందుకు సాగడం తమ కూటమి లక్ష్యమని తెలిపారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకొని మేనిఫెస్టోను రూపొందించినట్లు పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం–ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడమే లక్ష్యం అనే నినాదంతో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.అరుణకుమారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.రామచంద్రరావు, ఏఐటియుసి జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు, మధిర డిపో అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, డిపో కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, ఈయు, ఎన్ఎంయు, ఎన్ఎంయు(టి), జేఏసి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఉసురుపోసుకుని ఇప్పుడు చిలుక పలుకులా..!



- అక్రమ పొత్తులను కార్మికులు నమ్మే పరిస్థితి లేదు
- భారీ మెజార్టీతో ఎంప్లాయిస్ యూనియన్ కూటమిని గెలిపించండి
- ఇయూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరుతూ కార్మికుల ఉసురు పోసుకుంటున్న దొడ్డిదారి నాయకులు ఇప్పుడు మరోసారి టిజిఎస్ ఆర్‌టిసి కార్మిక లోకాన్ని మోసం చేసేందుకు చిలుక పలుకులు పలుకుతున్నారని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా ఎంప్లాయిస్ యూనియన్, ఎన్‌ఎంయూ, థామస్ రెడ్డి టిఎంయూ కూటమి జిల్లాలో మంగళవారం భద్రాచలం, మణుగూరు, ఇల్లెందు డిపోల్లో కార్మికులతో ముఖా ముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం డిపో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో శంకర్ గౌడ్ చిత్రపటానికి పూల మాలలేసి నివాళ్లర్పించారు. అనంతరం ఇయూ కూటమి పట్టణంలోని డిపో ఆవరణ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు మాట్లాడుతూ జేఏసి ఆధ్వర్యంలో 55 రోజుల పాటు సమ్మె చేయించి 35 మందికార్మికులను అశ్వద్ధామరెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం పొట్టనపెట్టుకున్నారని, కనీసం మృతి చెందిన కార్మిక కుటుంబాల నేటి కూడా పరామర్శించక పోవడం సిగ్గ చేటన్నారు. వారికి అధికార దాహమే తప్ప కార్మిక శ్రేయస్సు పట్టదని యద్దేవా చేశారు. టిజిఎస్ ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయించే సత్తా ఉన్న ఏకైక యూనియన్ ఎంప్లాయిస్ యూనియన్, ఆ కూటమి అని చెప్పారు. ప్రభుత్వంతో జతకట్టే నాయకులు కార్మిక సమస్యలను పరిష్కరించే పరిస్థితి ఉండదని, ప్రభుత్వానికి అనుకూలంగా వంతపాడుతారని అలాంటి వారివల్ల కార్మిక వర్గానికి ఒరిగేదేమీ లేదన్నారు. అనంతరం ఎన్‌ఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా మాట్లాడుతూ టిజిఎస్ ఆర్‌టిసి కి చెందిన విలువైన ఆస్తులను కాజేసే కుట్రతో అక్రమ పొత్తులు పెట్టుకుని బాణం గుర్తుని దొంగిలించి కార్మిక ఎన్నికల్లో పోల్గొంటున్నారని, ఇది ముమ్మాటికీ అక్రమ పొత్తే అన్నారు. ఇలాంటి వారు కార్మికుల హక్కులను పాలకుల వద్ద తాకట్టు పెడతారని ఆరోపించారు. నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి కార్మికులకు మేలు చేసేందుకు పనిచేసే యూనియన్ ఎంప్లాయిస్ యూనియన్ కూటమి అని, కాకీ, కద్దర్ మధ్య జరిగే ఈ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ కూటమి క్లాజ్ 3 బస్సు గుర్తు, క్లాజ్ 2 కాగద గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ జనరల్ సెక్రెటరీ అప్పారావు, రాష్ట్ర కార్యదర్శులు జివిఎస్ నారాయణ, కుందల భాస్కర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ పట్టణ కన్వీనర్ మారెడ్డి శివాజీ తో డిపోల నాయకులు సురేష్ మురళీ పవన్ క్రాంతి కుమార్ అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బోర్డులతో బోధన.. విద్యార్థులకు అల్పాహారం

**జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ విద్యను మరింత ఆధునికంగా మార్చడంతో పాటు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ బోర్డుల ద్వారా బోధన నిర్వహించడంతో పాటు, వచ్చే నెల నుంచి ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవి బాబు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి బోధన విధానాన్ని పరిశీలించడంతో పాటు విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం అధ్యాపకులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలోని ఇంటర్ విద్యార్థులకు వచ్చే నెల నుంచి అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కళాశాలల్లో కిచెన్ షెడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో జిల్లాలో 67 శాతం ఫలితాలు సాధించామని, ఈసారి నూరు శాతం ఫలితాల లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన బోధన కారణంగా అడ్మిషన్లు గణనీయంగా పెరిగాయని వివరించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేపై మండల స్పెషల్ ఆఫీసర్ హోదాలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో చర్చించి సర్వే పురోగతిని తెలుసుకున్నారు. మొదటి విడతలో మంజూరైన 678 ఇళ్లలో 619 ఇళ్లు పూర్తి అయినట్లు తెలిపారు. మిగిలిన 25 ఇళ్ల నిర్మాణాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రెండో విడతలో 549 ఇళ్లు మంజూరు కాగా, 249 దరఖాస్తులు అందాయని తెలిపారు. వీటిలో ఎల్1 కేటగిరీలో 106 ఇళ్ల సర్వే పూర్తయిందని, ఎల్2లో 9, ఎల్3లో 122 దరఖాస్తులు ఉన్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గ్రామస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఎం. యర్రయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన రవిబాబు, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సూచిస్తూ పలు ఆదేశాలు జారీ చేశారు.

# ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీని గెలిపించాలి

**ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ .బాబు**



**ప్రజాపక్షం/మణుగూరు:** ప్రభుత్వ విలీనం, ఉద్యోగ భద్రత, కార్మిక హక్కులు పరిరక్షణ పరిరక్షించబడాలంటే, ఆర్టీసీ మనుగడ కొనసాగాలంటే 9వ తేదీ జరగబోయే ఆర్టీసీ ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులు ఎంప్లాయిస్ యూనియన్, టీఎంయూ, ఎన్ఎంయు, జేఏసీ కూటమిని గెలిపించాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మణుగూరు ఆర్టీసీ డిపో దగ్గర ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ (జేఏసి) కూటమి ఆధ్వర్యంలో 9 వ తేదీ జరుగు ఆర్టీసీ ఎన్నికల ప్రచారాల్లో భాగంగా మంగళవారం మణుగూరు డిపో ఎదుట గేట్ మీటింగ్ నిర్వహించారు. ముందుగా ఉద్యమంలో అమరుడైన శంకర్ గౌడ్ కు పూలమాలవేసి నాయకులు, కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మణుగూరు బస్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి పవన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు, నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మౌలానా హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక సంవత్సరాలుగా ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఎంప్లాయిస్ యూనియన్ నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు స రెడ్డి పుల్లారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారాటి ప్రసాద్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు పి అప్పారావు ,జి ఎస్ నారాయణ,లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కందుల భాస్కర్ ఎన్ఎంయు నాయకులు ఎల్ ఆర్ కే రావు, కె ఎస్ పాల్ సీఎం కృష్ణ, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్ , సహాయ కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల బిక్షం, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, మణుగూరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ నాయకులు కె.మల్లికార్జున్, పవన్, మధు,మురళి, ఎం ఆర్ సి రావు, వైవి రావు, పి. ప్రసాద్, ఎస్ఎంఎస్ రావు. యాకూబ్ లింగస్వామి, ఎస్ కె సర్వర్, సోది కుటుంబరావు ఎస్ డి ఉమర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్టీసీ కార్మికులను ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ నాయకులు ఓట్లు అభ్యర్థించారు.

# రోడ్డుపైకి వచ్చిన మొసలిపిల్లను కాపాడిన యువత

**-యువతను అభినందించిన డిప్యూటీ రేంజ్ ఆఫీసర్**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై మంగళవారం ఓ మొసలి పిల్ల కనిపించింది. వేగంగా వస్తున్న వాహనాల కింద పడకుండా స్థానిక యువత అప్రమత్తమై దానిని సురక్షితంగా పట్టుకుని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీ అధికారులు మొసలి పిల్లను స్వాధీనం చేసుకుని అనంతరం గోదావరి నదిలో సురక్షితంగా వదిలారు. మొసలి పిల్లను కాపాడి అటవీశాఖకు అప్పగించిన యువకులు బబ్బు రాయుడుతో పాటు స్థానిక యువతను సారపాక డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ డి కృష్ణ అభినందించారు. అడవి జంతువులు కనిపిస్తే వాటికి ఎలాంటి హాని చేయకుండా వెంటనే అటవీశాఖకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీఓలు జి బాబురావు, బి భీమ్‌చందర్, బి ఉపేందర్ పాల్గొన్నారు.

# ఆళ్లపల్లి పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా నాయకులు ముసల రామకృష్ణ, వాంకుడోత్ రవి డిమాండ్ చేశారు. పీహెచ్‌సీని సందర్శించి సమస్యలను పరిశీలించారు. పీహెచ్‌సీలో ముగ్గురు వైద్యులు, అందులో ఒక గైనకాలజిస్ట్, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఇద్దరు మెయిల్ అసిస్టెంట్లు నియమించాలని డీఎంహెచ్‌ఓ, స్థానిక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లును కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మౌలిక వసతులు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు ఎండి ఖలీల్, సర్వేశ్, సిద్దు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న వంట కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ విజయలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో పూనెం నాగమణి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ వంట కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వంట కార్మికులకు సంబంధించిన సమస్యపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో చర్చించి సామరస్యంగా పరిష్కరించారు. ఈకార్యక్రమంలో బేతనబోయిన స్వప్న, పొదిలి మంగ, షేక్ వాయిదా, అలాగే మండల కమిటీ నాయకులు చింత నరసమ్మ, దూకుంట్ల ముత్యాలు, పూనెం నాగమణి, సనప్ నాగమణి, జోగా సావిత్రి, వరస లక్ష్మి , కల్తీ సుశీల, చింత నాగమణి, ఈసం రాంబాబు, పెండకట్ల రామలక్ష్మి , కొరస కర్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు బీజేపీ సన్మానం

**-అశ్వాపురం మండలంలో సేవా సంకల్ప్ అభియాన్**



**ప్రజాపక్షం/అశ్వాపురం:** సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అశ్వాపురం మండలం లోని మొండికుంట, బీజీ కొత్తూరు, సత్యనారాయణపురం, రామచంద్రపురం గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలను బీజేపీ నాయకులు సందర్శించి టీచర్లను సన్మానించారు. ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా 25ఏళ్ల ప్రజాజీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ జాతీయ, రాష్ట్ర కమిటీల ఆదేశాలు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం సాకారం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కొల్లు లింగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎంపల్లి సిద్దారెడ్డి, నెల్లిపాక పీఏసీఎస్ డైరెక్టర్ ముస్కు ధనలక్ష్మి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు గోసుల రాములు, పోలింగ్ బూత్ అధ్యక్షుడు పసునూరి సురేష్, పగడాల కృష్ణారెడ్డి, జంగిలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నబండిరేవులో ఉచిత పశువైద్య శిబిరం



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** పశువైద్య, పశుసంవర్ధక శాఖ, డీఎల్‌డీఏ వైరా సంయుక్త ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవులో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. 65 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స అందించడంతో పాటు నట్టల నివారణ మందులు, ఇతర వ్యాధులకు వైద్య సేవలు అందించారు. పశువులను పరీక్షించి పునరావృతంగా గర్భం దాల్చకపోవడం, ఈదులోకి రాకపోవడం, గర్భాశయ సమస్యలను గుర్తించి అవసరమైన చికిత్స అందించారు. పశువుల సంతానోత్పత్తి సామర్థ్యం మెరుగుపడేలా, వాతావరణ మార్పుల ప్రభావం నుంచి పశువులను కాపాడేలా రైతులకు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ తెల్లం సీతమ్మ, సర్పంచ్ మడకం జోగయ్య, పశువైద్యాధికారులు డాక్టర్ ఎన్ లిఖిత, డాక్టర్ కె సుధారాణి, గోపాలమిత్రల సూపర్‌వైజర్ జకరయ్య, గోపాలమిత్రులు రాంబాబు, నరేష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బస్సు, కాగడ గుర్తులకు ఓటు వేయండి



- కార్మిక సంక్షేమానికి భరోసా ఇయూ,ఎన్ఎంయూ
- ఎర్రజెండా అండతోనే సమస్యల పరిష్కారం
- ఎంఎల్ఏ కూనంనేని

**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** టిజిఎస్ ఆర్టీసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో బస్సు,కాగడా గుర్తులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈనెల 9న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని టిజిఎస్ ఆర్టీసి డిపో ఎదుట గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన ఆయన ఉత్సాహ భరితంగా ప్రసంగించారు. ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్‌కు సుదీర్ఘ పోరాట చరిత్ర ఉందని, ఎన్నో త్యాగాలు చేసి కార్మికుల అనేక హక్కులు విజయాలు సాధించిపెట్టిన ఘనత ఎర్రజెండాకే దక్కుతుందని కొనియాడారు. సంస్థను నమ్ముకుని నిరంతరతం శ్రమిస్తున్న కార్మికులు ఉద్యోగులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐఖ్యపోరాటాలే శరణ్యం అన్నారు. జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్‌లు కలిసి ఉమ్మడిగా బరిలో దిగుతున్నాయని తెలిపారు. కార్మిక పక్షాన నిలిచే ఆ కూటమిని తిరుగులేని మెజార్టీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘానికి క్లాజ్ 3 బస్సు గుర్తుకు, ఖమ్మం రీజియన్ స్థాయిలో క్లాజ్ 6లో భరిలో ఉన్న ఎన్ఎంయూ కాగడ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, కార్మికులన్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరంతరం పోరాడే శక్తులకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్ నాయకులు కంచర్ల జమలయ్య, నేరెళ్ల రమేష్. ఇయూ ఎన్ఎంయూ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎస్ బాబు, మౌలానా థామస్‌రెడ్డి, పిల్లి రమేష్ టివి ప్రసాద్, ఎస్‌డి నజీర్ ఆర్ఎస్ సింగ్ హరివర్మ జిసి శేఖర్ ఖాజా మొహీనుద్దీన్ జి రాజా రేణుకాదేవి రాధాదేవి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ బానోత్ రాంబాబు అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఏ కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో 2025, 26 మార్కెట్ ఆదాయ, వ్యయాలపై సమీక్ష నిర్వహించారు. టేకులపల్లి సబ్ యార్డు, మార్కెట్ కార్యాలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎంఎల్ఏ అడిగి తెలుసుకున్నారు. కామేపల్లి మండలంలో కొత్త సబ్ యార్డు ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై కూడా చర్చించారు. ఈసమావేశంలో వైస్‌ఛైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ మెట్ల రామకృష్ణ, సభ్యులు కుంజా వసంతరావు, జారే సమ్మక్క, బొల్లి రాజు, గుగులోత్ గబ్రూ, మాలోత్ బావుసింగ్, భూక్యా శివలాల్ నాయక్, బానోతు జింకు, ఊకే బుచ్చయ్య, జిగట వెంకన్న, మార్కెట్ జేఎంఎస్ పిక్లా నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఆయా పోస్టుపై గ్రామస్తుల ధర్నా

**ప్రజాపక్షం/ములకలపల్లి:** పాత గంగారం గ్రామ పంచాయితీ పరిధిలోని అల్లి గుంపు అంగన్‌వాడీ కేంద్రం ఆయా పోస్టును స్థానికులకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు అంగన్‌వాడీ కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. అల్లి గుంపు గ్రామానికి చెందిన పోస్టును కొత్త గంగారం గ్రామానికి చెందిన వ్యక్తికి కేటాయించినట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఈ వ్యవహారంలో రాజకీయ జోక్యం కారణంగానే స్థానికులకు అన్యాయం జరిగిందనే అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది సంబంధిత అధికారుల విచారణలో తేలాల్సి ఉంది. అంగన్‌వాడీ ఆయా పోస్టును స్థానిక అర్హ అభ్యర్థికి కేటాయించే వరకు తమ ఆందోళనను విరమించేది లేదని గ్రామస్తులు హెచ్చరించారు. అధికారులు వెంటనే స్పందించి ఎంపిక ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

# అనారోగ్య కార్మికులను ఇబ్బంది పెట్టొద్దు

మెడికల్ అటెండెన్స్ నిబంధనలు మార్చాల్సిందే!
- ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య



**ప్రజాపక్షం/చుంచుపల్లి:** సింగరేణిలో అనారోగ్య కారణాలతో విధులు నిర్వహించలేని కార్మికులకు గతంలో మాదిరిగా మెడికల్ ఇన్వాలిడేషన్ చేసి వారి డిపెండెంట్లకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అనారోగ్యంతో మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న పలువురు కార్మికులు తమ వంతు వచ్చినప్పుడు బోర్డుకు హాజరయ్యేందుకు భయపడుతున్నారని తెలిపారు. అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ 'ఫిట్ ఫర్ సేమ్ జాబ్' అంటూ తిరిగి పంపిస్తున్నారనే ఆందోళన కార్మికుల్లో ఉందన్నారు. దీంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. గతంలో వివిధ రకాల అనారోగ్య సమస్యలను పరిగణనలోకి తీసుకుని విధులు నిర్వహించలేని కార్మికులను ఇన్వాలిడేషన్ చేసి, వారి డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించే విధానం ఉండేదని గుర్తుచేశారు. అదే విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ప్రస్తుతం మెడికల్ బోర్డుకు 100 మంది హాజరవుతున్నప్పటికీ కనీసం 10 శాతం మందిని కూడా ఇన్వాలిడేషన్ చేయని పరిస్థితి కార్మికుల్లో ఆందోళనకు కారణమవుతోందన్నారు. తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన కార్మికులను సైతం మెడికల్ బోర్డు చుట్టూ తిప్పకుండా, గతంలో ఏరియా ఆసుపత్రుల్లో సీఎంఓ పరిధిలోని వైద్యులతో పరీక్షలు నిర్వహించి ఇన్వాలిడేషన్ చేసిన విధానాన్ని తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. 1981లో మను బోతుల కొమరయ్య ఆధ్వర్యంలో కార్మిక కుటుంబాలక వారసత్వ ఉద్యోగాల కల్పనపై కుదిరిన ఒప్పంద స్ఫూర్తిని యాజమాన్యం కొనసాగించాలని మిరియాల రంగయ్య కోరారు. కార్మికుల ఆరోగ్యం, కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుఇ మెడికల్ అటెండెన్స్ నిబంధనలను తక్షణమే సవరించి, గతంలో అమలు చేసిన ఇన్వాలిడేషన్ విధానాన్ని పునరుద్ధరించాలని మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం



**ప్రజాపక్షం/కూసుమంచి:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో కూసుమంచి మండలంలో కాంగ్రెస్ కార్యకలాపాలు చురుగ్గా సాగుతున్నాయని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బజ్జూరి వెంకట్‌రెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. పేద కుటుంబాలకు అండగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలోని పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన పేదలను పరామర్శించి రూ 10వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాలను ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా సహకరించడం, దరఖాస్తులపై అవగాహన కల్పించడం, భూములు, పట్టాలు తదతర రెవెన్యూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు బజ్జూరి వెంకట్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.

# సబ్‌స్టేషన్లలో విద్యుత్ సరఫరా పరిస్థితిపై పరిశీలన

-ట్రాన్స్‌ఫార్మర్ చెడితే 24గంటల్లో మార్చాలి
-నోడల్ అధికారి మధుసూదన్‌రావు



**ప్రజాపక్షం/ఇల్లందు:** విద్యుత్ సరఫరాను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించి వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని టీజీఎన్‌పీడీసీఎల్ నోడల్ అధికారి, జీఎం పి మధుసూదన్‌రావు సూచించారు. మంగళవారం మాణిక్యారం, కోమారారం, పోలారం సబ్ స్టేషన్లను సందర్శించి సరఫరా పరిస్థితిని పరిశీలించారు. సబ్ స్టేషన్ల పనితీరు, లోడ్ పరిస్థితులు, సరఫరా స్థిరత్వంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇల్లందు ఎస్‌పీఎం కేంద్రాన్ని సందర్శించి ఫెయిల్ అయిన నియంత్రికల మరమ్మతులను పరిశీలించారు. అన్ని సామర్థ్యాల ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉంచుకుని, ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయిన 24గంటల్లోపు శాఖ వాహనం ద్వారా తరలించి మార్చాలని ఆదేశించారు. వ్యవసాయ సీజన్ దృష్ట్యా అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించి సరఫరా పురుద్ధరించాలని, రైతులు, వినియోగదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల సర్పంచులు, ప్రజలతో మాట్లాడగా ప్రస్తుతం విద్యుత్ సరఫరాపై ఇబ్బందులు లేవని, ఫెయిల్ అయిన ట్రాన్స్‌ఫార్మర్లను సకాలంలో మార్చుతున్నారని తెలిపారు. పర్యటనలో వెంకటేశ్వర్లు(డీఈ ఎంఆర్‌టీ అండ్ కన్‌స్ట్రక్షన్), ఏడీఈలు రామారావు, రాంబాబు, ఏఈలు సతీష్, రజియా, పాల్గొన్నారు.

# వినోభానగర్‌లో పీఆర్ కమిషనర్‌కు స్వాగతం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ భద్రాచలం అధికారిక పర్యటనలో భాగంగా. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ ద్వారమైన జూలూరుపాడు మండలం వినోభానగర్ గ్రామ పంచాయతీ వద్ద జిల్లా యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కమిషనర్ కాన్వాయ్ వినోభానగర్ వద్దకు చేరుకోగ్గానే, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు "ఆమెను సాదరంగా ఆహ్వానించారు. వెల్‌కమ్ టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. వెల్‌కమ్ మేడమ్" అంటూ వినమ్రంగా పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కొద్దిసేపు అధికారులతో మాట్లాడిన కమిషనర్ అధికారులు గ్రామ సమగ్ర స్థితిగతులను వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న పల్లె ప్రగతి పనులు, ఉపాధి హామీ పథకం పురోగతి, నర్సరీల నిర్వహణ, మొక్కల సంరక్షణ మరియు పారిశుధ్య చర్యలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా ముఖద్వారంగా ఉన్న గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆదర్శవంతంగా కనిపించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధి నిధుల సద్వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో), డిప్యూటీ కమిషనర్, ప్రాజెక్ట్ డైరెక్టర్, డివిజనల్ పంచాయతీ అధికారి పాల్గొన్నారు. వీరితో పాటు జూలూరుపాడు ఎంపీడీవో, ఎంపీవో, స్థానిక సర్పంచ్ గంగావత్ నవీన్, ఏపీవో, ఈసీ, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గించాలి

- ఇసుక లారీల బెడద నుండి కాపాడాలి
- సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ కెచ్చల రంగారెడ్డి




**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రజలు భారంగా మారుతున్న విద్యుత్ చార్జీలను తగ్గించాలని, నిత్యవసర సరుకుల ధరలు నియంత్రించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విద్యుత్ చార్జీలను పెంచుతూ ఇచ్చిన సర్క్యులర్‌ను నిరశిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలని, ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసరాల ధరలను నియంత్రించాలని, భద్రాచలం నియోజకవర్గంలో ఇసుక లారీల బెడద నానాటికీ పెరిగిపోతోందని తద్వారా రోడ్లు ధ్వంసం కావడంతో పాటు ప్రజల ప్రాణాలు కూడా పోతున్నాయని చెప్పారు. రాజకీయ బలంతో అక్రమ పద్ధతుల్లో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తూ సహజ వనరులను దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని చట్టాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని దుయ్యబట్టారు. నిరుపేదలకు ఇంటి స్థలాలు కేయించి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని, డిమాండ్ల పరిష్కారం కోసం ప్రజలు ఐఖ్య ఉద్యమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెచ్చల కల్పన, మధుసూధన్ రెడ్డి దాసరి సాయన్న, మునిగెల శివ ప్రశాంత్ మునిగెల మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వరి తెగుళ్ల నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలి

-వ్యవసాయ అధికారి రామడుగు వాణి

**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పరిశీలించారు. పంటలో పాము పొడ, బ్యాక్టీరియా ఎండు ఆకు తెగుళ్లు అధికంగా ఉన్నట్లు గుర్తించి రైతులకు నివారణ చర్యలు సూచించారు. పాము పొడ తెగులు నివారణకు హెక్సాకోనజోల్ 5శాతం ఈసీ ఒక మిలీ, లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని, అవసరమైతే 12,15 రోజుల తర్వాత రెండో సారి పిచికారీ చేయాలని తెలిపారు. బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులుకు స్ట్రోప్టోసైక్లిన్ 30 గ్రాములు, కాపర్ ఆక్సీక్లోరైడ్ 200 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. తెగుళ్లు ఉన్న పొలాల్లో అధిక యూరియా వాడకాన్ని నివారించి, పొలంలో నీరు నిల్వ ఉండకుండా తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

# మిర్చి సాగుతో రైతులకు మండే కష్టం..!

-వర్షాలు లేక ఎండిపోతున్న పంటలు
-బోర్లను నమ్మి సాగు చేసి నష్టపోతున్న రైతులు
-భూగర్భ జలాలు అందుబాటులో లేక పెరుగుతున్న సాగు భారం
-ప్రభుత్వ సాయం కోసం రైతుల ఎదురుచూపు



**ప్రజాపక్షం/ తల్లాడ :** మిర్చి సాగు రైతులకు ఈ ఏడాది కష్టాలను మిగులుస్తుంది. వర్షాలను నమ్ముకుని మిర్చి పంట సాగు చేసిన రైతులకు ప్రకృతి సహకరించకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. వర్షాలు సమయానికి కురకపోవడం, భూగర్భ జలాలు అందుబాటులో లేకపోవడంతో సాగునీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిర్చి సాగుకు పెట్టుబడి భారీగా అవసరం కావడంతో రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు రోజు రోజుకు పెరుగుతున్నా పంటకు సరైన నీరు అందకపోవడంతో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

### బోర్లను నమ్మి నష్టాల పాలై ..

వర్షాలు కురవకపోవడంతో చాలా మంది రైతులు బోర్లను ఆశ్రయించారు. అయితే భూగర్జ జలాలు తగ్గిపోవడంతో బోర్లలో నీటి లభ్యత కూడా తగ్గిపోయింది. కొన్ని చోట్ల బోర్లు ఎండిపోవడంతో పంటలకు నీరు అందించలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. బోరు తవ్వకానికి మోటార్లు ఏర్పాటు చేయడానికి చేసిన ఖర్చులు సైతం రైతులకు అదనపు భారంగా మారాయి.

### చేతికొచ్చే సమయంలో పంట ఎండిపోతే...

మిర్చి పంటను కాపాడుకునేందుకు రైతులు రాత్రింభవళ్లు శ్రమిస్తున్నా ప్రకృతి పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆశలు నీరుగారుతున్నాయి. పంట ఎండిపోవడంతో పెట్టుబడులు తిరిగి వస్తాయో లేదోనన్న ఆందోళన రైతుల్లో నెలకొంది. అప్పులు తీర్చడం, కుటుంబ అవసరాలు తీర్చడం ఎలా అన్న ప్రశ్న రైతులను వేదిస్తుంది. వర్షాభావ పరిస్థితులు అనిశ్చితమైన వర్షపాతం, భూగర్భ జలాల అధిక వినియోగం, చెరువులు, కాలువల్లో తగినంత నీరు నిల్వ లేకపోవడం వంటి కారణాలతో మిర్చి రైతులు తీవ్ర సాగునీటి కొరతను ఎదుర్కొంటున్నారు. వర్షాధారంగా సాగు చేసిన పొలాలకు కీలక దశల్లో నీరు అందకపోవడంతో మొక్కలు వాడిపోవడం, పూత, కాయల అభివృద్ధి మందగించడం, దిగుబడి తగ్గడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి. పంటను కాపాడుకునేందుకు రైతులు బోర్ల, ట్యాంకర్లు, ప్రైవేట్ నీటి వనరులను ఆశ్రయిస్తున్నా నీటి మట్టాలు పడిపోవడం, విద్యుత్ సరఫరా అంతరాయాలు, పెరుగుతున్న డిజీల్, నీటి రవాణా ఖర్చుల కారణంగా నిరంతరాయంగా నీరు అందించడం కష్టమవుతుంది. సాగునీటి కొరతకు ప్రధాన కారణాల్లో తక్కువ వర్షపాతం మాత్రమే కాకుండా వర్షపు నీటి సంరక్షణ చర్యలు సరిగ్గా లేకపోవడం, చెరువులు, కాలువల పూడికతీత జరగకపోవడం, భూగర్భ జలాల పునరుద్ధరణ తగ్గిపోవడం, నీటి వినియోగంలో సమన్వయం లేకపోవడం కూడా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో బోర్ల సంఖ్య పెరగడం వల్ల అందుబాటులో ఉన్న భూగర్భ జలాలపై అధిక ఒత్తిడి ఏర్పడుతుంది. దీనితో చిన్న, సన్నకారు రైతులకు నీటి వనరులు అందుబాటులో లేకపోవడం లేదా నీటిని కొనుగోలు చేయాల్సి రావడం జరుగుతుంది. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీలు, బోర్లు, మోటార్లు, విద్యుత్ లేదా, డీజిల్ పై రైతులు ఇప్పటికే భారీగా పెట్టుబడులు పెట్టారు. నీటి కొరత వల్ల పంట ఎండిపోతే ఈ పెట్టుబడులు తిరిగి రాకపోవడంతో అప్పుల భారం పెరుగుతుంది. దిగుబడి తగ్గడం వల్ల మార్కెట్‌లో విక్రయించే మిర్చి పరిమాణం తగ్గి ఆదాయం పడిపోతుంది. మరోవైపు పంటను కాపాడుకునేందుకు అదనంగా నీరు కొనుగోలు చేయడం, మోటార్ల మరమ్మతులు చేయడం, విద్యుత్, డీజీల్ ఖర్చులు భరించడం వల్ల ఉత్పత్తి వ్యయం మరింత పెరుగుతుంది. ఫలితంగా రైతులు రుణాల వాయిదాలు చెల్లించలేకపోవడం తదుపరి పంటకు పెట్టుబడి సమకూర్చుకోలేకపోవడం వంటి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. అధికారులు గ్రామాల వారీగా పంటల పరిస్థితిని, బోర్ల నీటి మట్టాలను, చెరువులు, కాలువల్లోని నీటి నిల్వలను తక్షణమే పరిశీలించాలి. పంట నష్టాన్ని పారదర్శకంగా నమోదు చేసి ప్రభావిత రైతులకు త్వరగా పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. అత్యవసరంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, తాత్కాలిక నీటి పంపింగ్, విద్యుత్ సరఫరాలో ప్రాధాన్యత, కాలువల ద్వారా అందుబాటులో ఉన్న నీటి సమర్థ పంపిణీ వంటి చర్యలు చేపట్టాలి. రైతులకు డ్రిప్, స్ప్రింకర్ల వంటి సూక్ష్మ సాగు నీటి పద్దతులపై సాంకేతిక మార్గదర్శకత్వం సబ్సిడీ కూడా అందించాలి.

### ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు...

వర్షాభావ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం తక్షణమే పంటల పరిస్థితిపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని రైతులు కోరుతున్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని, సాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వ్యవసాయ రుణాల విషయంలో వెసులుబాటు కల్పించడంతో పాటు అవసరమైన చోట సాగునీటి వసతి కల్పించాలని రైతులు కోరుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, పెరుగుతున్న పెట్టుబడులు, సాగు నీటి కొరతతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే వారి ఆర్థిక పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రైతుల కష్టాలను గుర్తించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## భూ రీసర్వేకు క్షేత్రస్థాయి భూమే ప్రామాణికం : కలెక్టర్



**ప్రజాపక్షం/వైరా:** భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన భూ రికార్డుల రూపకల్పన కోసం చేపడుతున్న రీ సర్వేకు క్షేత్రస్థాయిలో ఉన్న భూమినే ప్రామాణికంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. వైరా మండలం నారపునేనిపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను సోమవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే విధానాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి రీ సర్వే ఉద్దేశ్యాన్ని వివరించారు. పట్టాదారు పాస్‌బుక్‌లోని విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి తేడా ఉంటే చుట్టుపక్కల రైతుల సమక్షంలో కొలతలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను నమోదు చేయాలని సూచించారు. అవసరమైన చోట పంచనామాలు నిర్వహించి, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, పట్టాదారు పాస్‌బుక్‌లను పరిశీలించాలని ఆదేశించారు. రికార్డుల్లోని వివరాలు, క్షేత్రస్థాయి పరిస్థితులు సరిపోల్చి ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, సర్వే నెంబర్, పట్టాదార్ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ఏ ఒక్క అర్హుడి భూమి వివరాలు కూడా రీ సర్వేలో తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండి., సంబంధిత భూపత్రాలను అధికారులకు అందజేసి సర్వేకు సహకరించాలని కలెక్టర్ కోరారు. పారదర్శకంగా రీసర్వే పూర్తి చేయడం ద్వారా భూ రికార్డుల్లో స్పష్టత తీసుకురావడంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా తహశీల్దార్ సురేష్, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది, రైతులు, భూ యజమానులు పాల్గొన్నారు.

## 11 నుంచి ఉమా పృథ్వీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రులు

**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండల కేంద్రంలోని శ్రీ ఉమా పృథ్వీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉమాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ నరాటి ప్రసాద్, అర్చకుడు వి సురేశ్ శర్మ తెలిపారు. 11న కలశస్థాపన, అమ్మవారి విగ్రహ తాత్కాలిక ప్రతిష్ఠతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రతి రోజూ ఉదయం 10:30గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 20న విజయదశమి సందర్భంగా రాత్రి 7గంటలకు శమీ పూజ జరుగుతుందని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని, ఉత్సవాల నిర్వహణకు ధన, ద్రవ్య, వస్తు రూపంలో సహకరించాలని కోరారు.



## రేపు ఖమ్మంలో జాబ్‌మేళా

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల ఎనిమిదిన ఖమ్మంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హరేకృష్ణ మూవ్మెంట్ చారిటి ఫౌండేషన్, లెఅర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరగనున్నాయన్నారు. ఖమ్మం నగరంలోని టిటిడిసి భవన్‌లో గురువారం ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని తెలిపారు. హరేకృష్ణ ఫౌండేషన్‌లో ప్రొడక్షన్ ఎగ్జిక్యూటీవ్, డిస్ట్రిబ్యూషన్ ఇంచార్జి, మెయింటెనెన్స్ ఎగ్జిక్యూటీవ్, స్టోర్ ఇంచార్జి, క్వాలిటీ కంట్రోల్ (ఇంచార్జి అండ్ ఎగ్జిక్యూటీవ్), చెఫ్స్, ఐటి, హెచ్‌ఆర్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయని అర్హత, అనుభవం బట్టి నెలకు రూ. 18వేల నుంచి రూ.80వేల వరకు వేతనం చెల్లిస్తారని పని ప్రదేశం ముల్కలపల్లిలో ఉంటుందని తెలిపారు. లెఅర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ ద్వారా ఇన్ఫోసిస్ జిఈఈటి క్రింద డిగ్రీ ఉత్తీర్ణులైన 19 నుంచి 28 ఏళ్ల యువతీ, యువకులకు శిక్షణతో కూడిన ప్లేస్‌మెంట్స్ కల్పించనున్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాలు జిరాక్స్ కాపీలతో జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 7075936289, 9912465999 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## కోటిన్నర రూపాయలకు ఐపి

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** ఖమ్మం న్యాయస్థానంలో వస్త్ర వ్యాపారి ఒకరు కోటిన్నర రూపాయలకు ఐపి దాఖలు చేశారు. కొణిజర్ల మండలంకు చెందిన వస్త్ర వ్యాపారి కె. సరోజ 65 మంది రుణదాతలను ప్రతివాదులుగా చేరుస్తూ ఆమె పిటిషన్ దాఖలు చేశారు. వస్త్ర వ్యాపారాన్ని అభివృద్ధి చేయడం కోసం బంధువులు, స్నేహితుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకున్నానని వ్యాపారంలో తీవ్ర నష్టాలు రావడంతో బాకీలు తీర్చలేని పరిస్థితి ఏర్పడిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన పరిస్థితిని గమనించి తనను దివాళాదారురాలిగా ప్రకటించాలని ఆమె కోరారు.

## అందాల పోటీ విజేతగా ఖమ్మం యువతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఢిల్లీలోని వివాంటా హోటల్‌లో డికే పేజెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు జిమ్మి గరిమా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైడ్ ఆఫ్ ఇండియా 2026 గ్రాండ్ ఫినాలేలో ఖమ్మం నగరంలోని మమత రోడ్డు ప్రాంతానికి చెందిన కోవూరి అలైఖ్య విజేతగా నిలిచారు. ప్రైడ్ మిసెస్ తెలంగాణ 2026 (జి2) విభాగంలో ఆమె విజేతగా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో మిస్టర్, మిస్, మిస్ టీన్, మిసెస్ విభాగాలలో దేశ వ్యాప్తంగా పలువురు పోటీదారులు పాల్గొన్న ఈ వేడుకల్లో ఖమ్మం నుంచి కోవూరి అలైఖ్య పోటీలో పాల్గొన్నారు. కోవూరి అలైఖ్య అందంతో పాటు ప్రతిభా, ఆత్మవిశ్వాసం, ఆకట్టుకునే ప్రదర్శనతో పోటీలో అందరి దృష్టికి ఆకర్షించి వివిధ దశల్లో ప్రతిభ కనబర్చి టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. జ్యూరి ప్యానల్ సభ్యురాలిగా సోనాల్ గోపాలియా, వ్యాఖ్యాతగా అమన్ యాతన్ వర్మ వ్యవహరించారు. విజేతగా నిలిచిన అలైఖ్యను కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఖమ్మంజిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

## చిన్నజీయర్ స్వామికి ఆహ్వానం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో ఈనెల 12న టిటిడి ఆధ్వర్యంలో జరగనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాద్‌లో చిన్న జీయర్‌స్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి ఆలయ నిర్మాణానికి సంబంధించిన నమూనాను అందజేశారు. భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/చింతకాని :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో 17మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమానికి కొదవ లేకుండా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి, ఆత్మ కమిటీ డైరక్టర్లు కొప్పుల గోవిందరావు, చట్టు వెంకటేశ్వర్లు, మార్కెట్‌కమిటీ డైరక్టర్లు నాగార్జున, ఖాసీం, నాగులవంచ సహకార సంఘం అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు, సర్పంచులు , గిర్దావర్ ఏకవీర, లబ్దిదారులు పాల్గొన్నారు.

## కృష్ణయ్య వర్ధంతి సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** దొడ్డ కృష్ణయ్య వర్ధంతి సభను విజయవంతం చేయాలని తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల ఏడున బుధవారం నిర్వహించనున్న దొడ్డ కృష్ణయ్య 33వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. బాలపేట గ్రామ మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నర్సింహారావు అధ్యక్షతన మంగళవారం బాలపేటలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని కార్యకర్తలు, ప్రజలకు దిశానిర్దేశం చేశారు. బుధవారం ఉదయం అన్నారుగూడెంలోని దొడ్డ కృష్ణయ్య భవనం నుంచి భారీ బైక్ ర్యాలీ ప్రారంభం కానుందన్నారు. ఈ ర్యాలీలో గ్రామం నుంచి ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈనెల ఏడున బుధవారం సాయంత్రం జరగనున్న కృష్ణయ్య వర్ధంతి సభకు సత్తుపల్లి మాజీ ఎంఎల్‌ఎ సండ్ర వెంకటవీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారని దొడ్డ శ్రీనివాసరావు తెలిపారు.